## రెవెన్యూ సిబ్బందితో
# వాగ్వాదం

విశ్రాంత జవానుకు .. భూమిని కేటాయించొవద్దన్న వదలపర్తి గ్రామస్తులు

సరిహద్దుల గుర్తించేందుకు వెళ్లిన సిబ్బందిని అడుకున్న వైనం


పోలీసులు సర్దిచెప్పడంతో శాంతించిన స్థానికులు

వెనుదిరిగిన అధికారులు



3

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం। 12। జూలై। 2025 పేజీలు 4




## ప్రజల జీవితాలకే చిల్లు

యథేచ్ఛగా వ్యాపారం

ఉత్పత్తి తక్కువ రసాయనలదే ఎక్కువ

పట్టణం నుండి మారుమూల పల్లెలకు సరఫరా

ఎక్సైజ్ శాఖ ఏం చేస్తున్నట్లో?

3

# కల్తీ కల్లు దందా



## ఇంటర్‌లోనే జీవితాల మలుపు

### ప్రిన్సిపాల్ రాం ప్రసాద్

**నాగిరెడ్డిపేట జులై 11(ప్రజాజ్యోతి):** ఇంటర్‌లోనే విద్యార్థుల జీవితాల మలుపు ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ అన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడారు.

విద్యార్థులు ఇంటర్మీడియట్ కోర్సులో విజయం సాధించడానికి ప్రణాళికాబద్ధంగా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ కోర్సు జీవితంలో చాలా కీలకమైనదని, ఈ కోర్సు జీవితంలో మరియు భవిష్యత్తులో కెరీర్‌కు దిశానిర్దేశం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్.. జూనియర్ కాలేజీ, గోపాల్‌పేటలోని ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తుందని, వారి విజయానికి కృషి చేస్తుందని ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ హామీ ఇచ్చారు. ఈ సంస్థలో చేరినందుకు విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యా రంగంలో విజయం సాధించడానికి ఆయన చిట్కాలు ఇచ్చారు. అంతకుముందు పాఠశాల లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రూపురేఖలు ,ప్రతిభను బట్టి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినులు లక్ష్మీ ప్రసన్నను మిస్ స్మార్ట్‌గా ,అబ్దుల్ సయీద్‌ను మిస్టర్ స్మార్ట్‌గా న్యాయనిర్ణేతల ప్యానెల్ ఎంపిక చేసింది.సంస్థలోని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## సీలింగ్ ఫ్యాన్ వితరణ

**ఎల్లారెడ్డి జూలై-11(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని బీసీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు వార్డు కాంగ్రెస్ నాయకుడు పాషా ఒక సీలింగ్ ఫ్యాన్‌ను వితరణ చేశారు. గతంలో కూడా ఆయన చిన్నారులకు పలకలు, ఇతర అవసరమైన సామగ్రిని అందజేసి వారి విద్యా అవసరాలను తీర్చడంలో సహకరించారు. అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం పాషా దృష్టికి రాగా, వెంటనే స్పందించి ఈ సీలింగ్ ఫ్యాన్‌ను అందించారు.ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ, చిన్నారులు సౌకర్యవంతంగా విద్యను అభ్యసించేలా చూడటం తమ బాధ్యత అని, ఈ చిన్న సహాయం ద్వారా వారికి ఇబ్బందులు తొలగాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు స్ఫూర్తితో తాను సామాజిక సేవలో తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని, పాషా చొరవను అభినందించారు. గతంలో అందించిన పలకలు, సామగ్రి, మరియు ఇప్పుడు సీలింగ్ ఫ్యాన్ వితరణ ద్వారా చిన్నారులకు మెరుగైన వాతావరణం, విద్యా సౌకర్యాలు అందుతాయని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పడకేసిన పారిశుధ్యం





**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 11** ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం పక్కదారి పడుతుంది అనడానికి ఇదే నిదర్శనం. నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలలో గత కొన్ని నెలలుగా పారిశుధ్యం పడకేసింది. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో పలు కాలనీలలో మురికి కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి కాలనీలలో దుర్గంధపు వాసన విరిజల్లుతుంది. దీంతో స్థానికులు గ్రామపంచాయతీ కార్యదర్శి విన్నపించిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు పరిశుభ్రతపై అన్ని రకాల చర్యలు చేపట్టిన ఇక్కడ మాత్రం పారిశుధ్యంపై ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని పలు కాలనీలలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## టపాసుల కాల్చి సంబురాలు

### సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జూలై 11** బిబిపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కోట కేటాయించినందుకు బిబిపేట్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు సితార రమేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి సంబరాలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిబిపేట్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుతారి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాత రాజు మైనార్టీ సెల్ మహమ్మద్ సలీం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్ మండల కో ఆప్షన్ సభ్యుడు ఆసిఫ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమా గౌడ్ వెంకట్ గౌడ్ శ్రీహరి బిబిపేట్ మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు గారి మహేష్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆర్థిక సహాయం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి జూలై 11** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం రంగంపేట గ్రామంలో పాసుల భాస్కర్ అప్పుల బాధతో మరణించడం జరిగింది. అతని కుటుంబానికి మాదిగ సేవా సమితి కామారెడ్డి జిల్లా సభ్యులందరూ ఆర్థిసహాయం చేశారు. రంగంపేట గ్రామ సభ్యులు ఆదరి శివరాజు, ఆదరి సంతోష్, ఆదరి నరేంద్ర కుమార్, ఆదరి శంకర్, ఆధరి ప్రేమ్ కుమార్, పాసుల సాయిలు, పాసుల రాజయ్య, భూపాలపల్లి ప్రవీణ్ కుమార్, పాసుల బాలయ్య, పాసుల లింగం, ఆదరి తిరుపతి, ఆదరి రాములు, పాసుల రమేష్, ఆదరి రాజనర్సయ్య, సమక్షంలో పాసుల భాస్కర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.

## ఇందిరమ్మ పరిశీలన

**నాగిరెడ్డి పేట్,జూలై 11( ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని గోలిలింగాల గ్రామన్ని శుక్రవారం ఎంపీడీవో ప్రభాకర్ చారి సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను త్వరగ పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఫ్రైడే డ్రై డేలో కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఇళ్ల వద్ద చెత్త నిలువలు ఉండరాదని, పనికిరాని వస్తువులు, పాడైపోయిన వస్తువులు ఉంచరాదని అన్నారు. వీటివల్ల దోమలు అధికమై విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు.ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాల ప్రహరీ నిర్మించాలని వినతి

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ 11:** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రహరీ గోడ శితి శిథిలా వ్యవస్థతో గోడ కూలిపోవడం జరిగింది ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు చెప్పిన స్పందించకపోవడంతో పాటు గ్రామస్తులు వివిధ సంఘాలు దృష్టికి తీసుకువెళ్లిన ఈ సమస్య సమస్యగానే ఉంటుందని విద్యార్థులు వాపోతున్నారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ నిర్మించాలని భూంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఆయన స్థానికంగా స్పందించి చేద్దామని చెప్పడం జరిగింది. ఈ ప్రహరీ గోడ లేకపోవడంతో. అసామిక కార్యకలాపాలకు అడ్డగా మారిన భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల పాఠశాల ఆవరణలో వివిధ వ్యర్థాలు కనిపించడం గమనార్హం వెంటనే. అందరూ గుర్తు తెలియని వ్యక్తులు నల్ల ట్యాబ్ లను విరగొట్టడం కాకుండా అక్కడ అస్మిక కార్య పాలు చేస్తున్నారని విద్యార్థులు ఉపాధ్యాయులు వాపోతున్నారు. వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని విద్యార్థులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ను వేడుకుంటున్నారు..

## పోచమ్మకు బోనం సమర్పణ



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 11** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని ఆరేడు గ్రామంలో శుక్రవారం నల్ల పోచమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. మహిళలు నల్ల పోచమ్మ కు బోనాలను సమర్పించారు. అనంతరం గ్రామస్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగుండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## చెరువులో పడి మహిళ ఆత్మహత్య



**రామారెడ్డి జూలై 11( ప్రజా జ్యోతి)** శనిగరం రాజు( 48) మరొకరు తారాగణం, వృత్తి డ్రైవర్ గ్రామం పోసానిపేట, ఇరువురు అన్నదమ్ములు ఇద్దరు అక్కాచెల్లెలు తండ్రి గత 4 సంవత్సరాల క్రితం చనిపోయాడు తల్లి శనిగరం బాలమణి భర్త రాజయ్య (65) 2 సం క్రీతం కడుపు నొప్పి వల్ల ఆపరేషన్ అయ్యిందీ 4 నెలలు క్రీతం కంటి ఆపరేషన్ కూడా అయ్యిందీ మరియు బిపి షుగర్ తో బాధపడుతోంది. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటికి రాగా అమ్మ ఇంట్లో మంచం పై కడుపు నొప్పితో బాధ పడగ హాస్పిటల్ వెల్దాం అనగా సాయంత్రం పోదాం అన్నారు. పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా అమ్మ కనిపించలేదు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా కనిపించలేదు, చుట్టుపక్కల గ్రామాలలో వెతికినా ఎక్కడ కనిపించలేదు

అలగే బంధువుల ఇంటికి కాల్ చేసిన రాలేదు అని అన్నారు. శుక్రవారం ఉదయం 8:30 కి గ్రామ శివారు పంతులు కుంట దగ్గరకు వెళ్ళితే కుంట ఒడ్డు మీద ఫిర్యాదుదారుని అమ్మ కంటి అద్దాలు చెప్పులు శాలువా కనిపించాయి నీళ్ళు లోకి చూడగా నీళ్ళు పై కుంటలో పడిపోయింది. అనరోగ్యం తో బాధతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంది. మా అమ్మ మరణం పై ఎటువంటి అనుమానం లేదు అని ఫిర్యాదుదారుడు తెలపడం జరిగిందని స్థానిక ఎస్సై లావణ్య తెలిపారు.

## సరిపడా యూరియా అందిస్తున్నాం



**ఆర్మూర్, జులై 11 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్, జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, లో ఎరువులను రైతులకు సకాలంలో అందిస్తున్నామని సొసైటీ సెక్రెట్రి గడ్డం తిరుపతి రెడ్డి, తెలిపారు. ఇప్పటివరకు ఒక లక్ష 69 వేల యూరియా బస్తాలను రైతులకు అందించామని ఇంకా దాదాపు 4 లారీల వరకు యూరియా వస్తుందని రైతులకు సకాలంలో ఎరువులను అందిస్తున్నామని ఆయన అన్నారు. సొసైటీకి లింకు గ్రామాలైన అర్గుల్, జక్రాన్పల్లి, పడకల్, చాంద్ మియాబాగ్, కేశ్ పల్లి, బాల్ నగర్, గన్యా తాండ, పుప్పలపల్లి, మాదాపూర్, సికింద్రా పూర్, వివేక్ నగర్ తాండ నారాయణపేట, దాదాపు 12 గ్రామాలతో కలుపుకొని ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు జరిగింది, ప్రతి గ్రామంలోని రైతులకు సొసైటీ ద్వారా సేవలు అందిస్తున్నాం దాదాపు 5 గోదాములు ఎరువులను నిలువ చేసుకోవడానికి నిర్మించామని తెలిపారు. చైర్మన్,డైరెక్టర్ల సహకారంతో సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు అందించడంలో ముందున్నామని ఆయన తెలిపారు.

# కల్లు కాదు.. కాలకూటం !

- ప్రజల జీవితాలకే చిల్లు
- యథేచ్ఛగా కల్తీ కల్లు దందా
- ఉత్పత్తి తక్కువ రసాయనలదే ఎక్కువ
- పట్టణం నుండి మారుమూల పల్లెలకు సరఫరా
- ఎక్సైజ్ శాఖ ఏం చేస్తున్నట్టో?



**ఆర్మూర్, జులై 11 (ప్రజాజ్యోతి) :** ఆర్మూర్ పట్టణ కేంద్రంగా కొనసాగుతున్న కల్తీ కల్లు దందా స్వచ్ఛమైన ఈత కల్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు చెప్తారు కానీ స్వచ్ఛమైన కళ్ళు దొరకడం ఇప్పుడు గగనమే దీనికి బదులుగా నిషేధిత రసాయనాలతో తయారుచేసిన కల్తీ తెల్ల కల్లును ఆర్మూర్ పట్టణాన్ని కేంద్రంగా చేసుకొని కొందరు. గ్రామాలకు సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రాణాంతకరమైన నిషేధిత పదార్థాలను ఉపయోగించి కల్లును తయారుచేసి విక్రయిస్తూ అకల్లు తాగిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి కల్తీ కల్లు తాగి కొందరు పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. రసాయనలతో తయారుచేసిన కల్తీ కల్లును తాగి కొందరు ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయి ఇలాంటి కల్లును సేవించడంతో అనారోగ్యంతో పాటు ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్న కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు కల్తీ తెల్లకల్లునుఅరికట్ట లేకపోవడం వెనకాల పలు అనుమానాలు అయితే వ్యక్తం అవుతున్నాయి అధికారులకు మామూళ్లు ఏమైనా ముడుతున్నాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి

తాగిన వారికి మత్తు రావడం కోసం వ్యాపారులు వివిధ రసాయనాలను కలిపి తెల్ల కళ్ళు ను తయారు. చేస్తున్నారు. 20 లీటర్ల స్వచ్ఛమైన కల్లుతో దాదాపు 300 లీటర్లకు పైగా కల్తీకల్లును తయారు చేస్తున్నారు. కల్లు ను తయారు చేయడానికి నిషేధిత పదార్థాలు అల్ఫ్రోజోలం, డైజోఫామ్, క్లోరోఫామ్, క్లోరోహైడ్రేడ్, నిషేధిత రసాయనాలే కాకుండా అమోనియం,సోడాయాష్, కుంకుడుకాయలాంటి పదార్థాలనువాడుతున్నారు. 10% స్వచ్ఛమైనకల్లు 90%కల్తీ కల్లును తయారు చేసి విక్రయిస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. రసాయనాలతో తయారుచేసిన తెల్లకల్తీ కల్లును తాగితే అనారోగ్యంతో పాటు నాడీ వ్యవస్థ పై ప్రభావం చూపిస్తుంది చూపు మందగిస్తుందని వైద్య ఆరోగ్యశాఖ తెలియజేస్తుంది అలాగే జ్ఞాపక శక్తిని కోల్పోవడం మూత్రపిండాలపై ప్రభావం చూపడంతో వ్యాధులు సోకి ప్రాణాలు సైతం పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

**హైదరాబాదులో జరిగిన ఘటన ఆర్మూర్ లోజరగదా?**

ఈమధ్య హైదరాబాదులో రసాయనలతో తయారుచేసిన కల్తీ కల్లు తాగి ముగ్గురు మృతి చెందగా దాదాపు 10మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మనకు తెలిసిందే హైదరాబాదులో జరిగినది ఆర్మూర్ లోజరగదా? అనేది ప్రజల్లో మెదులుతున్న భయం అలాంటి సంఘటన జరగకముందే సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టి రసాయనాలతో తయారు. చేస్తున్న కల్తీ కల్లు డిపోలను సీజ్ చేయాలని ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కల్లువిక్రయాలు బహిరంగంగానే జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు అటువైపు దృష్టి సారించకపోవడం చర్చనియాంశంగా మారుతుంది చూసి చూడనట్లు వ్యవహరించడంతోనే కల్తీతెల్ల కల్లు వ్యాపారం జోరుగా కొనసాగుతోంది అని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రెవెన్యూ సిబ్బందితో వాగ్వాదం

- భూమిని విశ్రాంత జవానుకు కేటాయించొవద్దన్న వదలపర్తి గ్రామస్తులు
- సరిహద్దుల గుర్తించేందుకు వెళ్లిన సిబ్బందిని అడుకున్న వైనం
- పోలీసులు సర్దిచెప్పడంతో శాంతించిన స్థానికులు
- వెనుదిరిగిన అధికారులు




**నాగిరెడ్డిపేట్, జులై11(ప్రజాజ్యోతి):** విశ్రాంత జవాను భూమి సరిహద్దులు గుర్తించేందుకు వెళ్లిన రెవెన్యూ సిబ్బందితో నాగిరెడ్డి పేట్ మండలం వదలపర్తి గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. ఆయనకు ఇక్కడ భూమిని కేటాయించొద్దంటూ అడ్డుకున్నారు. విషయానికొస్తే.. సంగారెడ్డి జిల్లా మాసానిపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత జవాన్ విఠల్ కు ప్రభుత్వం... వదలపర్తి గ్రామ శివారులో సర్వేనంబర్ 311లో 5 ఎకరాల భూమి కేటాయించింది. యాజమాన్య హక్కుతో పాటు పాసుపుస్తకాలు ఇచ్చింది. కాని పొజిషన్ చూపించలేదు. దీంతో ఆయన భూభారతిలో దాని కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయమై రెవెన్యూ సిబ్బంది భూమికి సరిహద్దులు గుర్తించేందుకు రాగా.. ఈ ప్రాంతంలో భూమిని కేటాయించొద్దని తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందితో గొడవ కు దిగారు. ఈ భూమి తమ గ్రామానికి చెందాలని ఎవరికీ ఇవ్వొద్దని అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై భార్గవ్ గౌడ్ తో పాటు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని స్థానికులకు నచ్చజెప్పగా శాంతించారు. వారి నుంచి వ్యతిరేకత రావడంతో చేసేదేమీ లేక అధికారులు వెనుదిరిగారు.



## బాధిత కుటుంబాలకు సహాయం

ఏర్గట్ల: జులై 11: (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆర్థిక సహాయం మండల కేంద్రానికి చెందిన నవాబ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించడం జరిగింది. మునిమాణిక్యం సునీల్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించడం జరిగింది. ఇరువురి కుటుంబాలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ ఆర్థిక సహాయాలను అందించడం జరిగింది.

# సమాచార హక్కు చట్టానికి తూట్లు





కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి, జులై 11 సామాన్యుడి చేతిలో ఆయుధం సమాచార హక్కు చట్టం అలాంటి సమాచార హక్కు చట్టానికి కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా క్రింది స్థాయి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పలు మండలాలలో సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు ఒకవేళ పట్టించుకోవలసి వచ్చిన సరియైన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తూ దరఖాస్తులుదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. సామాన్య జనానికి సమాచార హక్కు చట్టం అనేది ఒక అస్త్రంగా ఉపయోగపడుతుంది కానీ జిల్లావ్యాప్తంగా పలు మండలాలలో ఈ చట్టానికి లోబడి చాలామంది అధికారులు సరిగా పనిచేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయి. ఇంకా లోతుగా పరిశీలించి చూస్తే అసలు సమాచార చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తులను క్రింది స్థాయి అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దరఖాస్తుదారులకు సరియైన సమాచారం అందించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి చాలా రోజుల తర్వాత సమాచార కమిషనర్ ను నియమించడం జరిగింది.

రాష్ట్రస్థాయిలో కూడా సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తులు పేరుకుపోయి ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఇవ్వడం లేదని కొందరు దరఖాస్తుదారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా కూడా క్రింది స్థాయి ఉద్యోగులలో మార్పు రావడం లేదు. కొన్ని కార్యాలయాలలో మీరు అడిగిన సమాచారం అందించడానికి పెన్ డ్రైవ్ పంపించండి అని అధికారులు అడుగుతున్నారు వారు అడిగిన పెన్ డ్రైవ్ పంపించిన తర్వాత కూడా సమాచారం అందించకుండా ఆలస్యం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉన్న ఒకే ఒక్క అవకాశం సమాచార హక్కు చట్టం అలాంటి సమాచార హక్కు చట్టాన్ని పక్కదారి పట్టకుండా సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్.టి.ఐ యాక్టివిస్టులు కోరుతున్నారు. ప్రజల కోసం తీసుకువచ్చిన చట్టాలను ప్రజలకు అందకుండా కొందరు అధికారులు పక్కదోవ పట్టించడ%శీ% సరియైన పద్ధతి కాదు అంటూ అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జిల్లావ్యాప్తంగా సమాచార హక్కు చట్టాన్ని పక్కదారి పట్టకుండా అమలు పరచాలని ఉన్నతాధికారులను ఆర్టీఐ ఆక్టివిస్టులు కోరుతున్నారు.

కామారెడ్డికి చెందిన ఆర్టీఐ యాక్టివిస్ట్ పెద్ద కొడపగల్ మండలానికి చెందిన ఒక గ్రామ పంచాయతీ కి సమాచారం కోసం దరఖాస్తు చేసి దాదాపు 45 రోజులు కావస్తున్న అధికారులు అడిగినటువంటి పెన్ డ్రైవ్ అందించినా కానీ అతడికి సమాచారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయాడు. ఇట్టి విషయంలో 2 సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన క్రింది స్థాయి ఉద్యోగులు స్పందించక పోవడం గమనార్హం.

# సవాళ్లు, ప్రభావాలపై అవగాహన




**నేడు ప్రపంచ జనాభా దినోత్సవం ప్రాముఖ్యత ఏంటో తెలుసా..! ప్రభుత్వ వైద్యాధికారి సురేష్**



**రామారెడ్డి జూలై 11 (ప్రజా జ్యోతి)** ప్రతి ఏటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ప్రపంచ కార్యక్రమం. మానవుల పెరుగుతున్న జనాభా చాలా ఆందోళన కలిగించే విషయంగా పేర్కొనబడింది. అందుకే ప్రపంచ జనాభాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, పర్యావరణ పరిణామాల వంటి ప్రబలమైన సమస్యలను విశ్లేషించడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు. పునరుత్పత్తి, ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, స్థిరమైన అభివృద్ధి వంటి జనాభా-సంబంధిత ఆందోళనలను పరిష్కరించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి ఈ ముఖ్యమైన దినోత్సవం ఐక్యరాజ్యసమితిచే స్థాపించబడింది. జనాభా డైనమిక్స్ అందించే సవాళ్లు, అవకాశాలను గుర్తించడం ద్వారా, ప్రపంచ జనాభా దినోత్సవం ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు చర్చల్లో పాల్గొనడానికి, చర్య తీసుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది. ఈ ప్రత్యేక రోజున ఐక్యరాజ్యసమితి అన్ని దేశాలకు స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించడానికి అవగాహన, సహకారం, వినూత్న పరిష్కారాలను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది. ఏళ్లుగా ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన పెంచడంలో, పునరుత్పత్తి హక్కుల కోసం వాదించడంలో, స్థిరమైన అభివృద్ధికి, వ్యక్తులందరి శ్రేయస్సుకు తోడ్పడే విధానాలు, కార్యక్రమాలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది.

**ప్రపంచ జనాభా దినోత్సవం..!**

ప్రపంచ జనాభా ఐదు బిలియన్లు దాటినపుడు 1987 జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం స్థాపించబడింది. ప్రస్తుతం, ప్రపంచ జనాభా 8 బిలియన్లకు పైగా ఉంది. 20వ శతాబ్దం మధ్యలో, ప్రపంచం జనాభా పెరుగుదలలో వేగవంతమైన పెరుగుదలను చూసింది. దీనిని "జనాభా విస్ఫోటనం" అని పిలుస్తారు. అదే సమయంలో, ఆధునిక వైద్యం పరిచయం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలలో మెరుగుదలలు, సాంకేతిక పరిజ్ఞానం పురోగతి మరణాల రేటులో గణనీయమైన క్షీణతకు దారితీసింది. ఫలితంగా జనాభా పెరుగుదలకు దారితీసింది. ఈ వేగవంతమైన వృద్ధి వనరులు, మౌలిక సదుపాయాలు, సహజ పర్యావరణంపై అపారమైన ఒత్తిడిని కలిగిస్తుంది.ప్రపంచ జనాభా దినోత్సవం 2023 థీమ్ ప్రతి సంవత్సరం జరుపుకునే 'ప్రపంచ జనాభా దినోత్సవం' థీమ్ ఆధారితమైనది.ఈ రోజును ప్రపంచవ్యాప్తంగా వివిధ ఇతివృత్తాలపై ప్రతి సంవత్సరం జరుపుకుంటారు.ఈ క్రమంలో, ప్రపంచ జనాభా దినోత్సవం 2023 థీమ్ 'లింగ సమానత్వం శక్తిని వెలికితీయడం'. మనలో మొత్తం 8 బిలియన్ల మంది భవిష్యత్తు ఆశలు, అవకాశాలతో నిండినది.

**అధిక జనాభా సవాళ్లు ఆహార భద్రత..!**

పెరుగుతున్న జనాభా ప్రపంచ ఆహార ఉత్పత్తి వ్యవస్థపై ఒత్తిడి తెచ్చి, ఆహార కొరత, పోషకాహార లోపం, ఆకలి సమస్యలను కలిగిస్తుంది. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను కొనసాగిస్తూ ఆహారం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో ఇది పెద్ద సవాలుగా ఉంది.

**పట్టణీకరణ, గృహనిర్మాణం..!**

అధిక జనాభా విస్తృతమైన పట్టణీకరణకు దారితీసింది. ఫలితంగా రద్దీగా ఉండే నగరాలు, సరిపడని గృహాలు, మురికివాడలు ఏర్పడ్డాయి. సరైన మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడం ప్రజారోగ్యం, శ్రేయస్సుకు గణనీయమైన సవాళ్లను కలిగిస్తుంది.

**పర్యావరణ ప్రభావాలు..!**

పెరుగుతున్న జనాభా సహజ వనరులపై విపరీతమైన ఒత్తిడిని కలిగిస్తుంది. అటవీ నిర్మూలన, నీటి కొరత, కాలుష్యం, వాతావరణ మార్పులకు కారణమవుతుంది.

**ఆరోగ్య సంరక్షణ, విద్య..!**

పెరుగుతున్న జనాభాకు తగిన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడం ఒక ముఖ్యమైన సవాలు. జనాభా పెరుగుతూనే ఉన్నందున, వైద్య సంరక్షణ, విద్యతో సహా అవసరమైన సేవలను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా చూడటం చాలా కష్టంగా మారుతోంది.

**పెరుగుతున్న జనాభాకు శాశ్వత పరిష్కారం..!**

కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత విద్యను ప్రోత్సహించడం, మహిళా సాధికారత, కుటుంబ నియంత్రణ సేవలకు ప్రాప్యతను అందించడం జనాభా పెరుగుదలను నియంత్రించడానికి ముఖ్యమైన దశలు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు వ్యక్తులు కుటుంబ పరిమాణం గురించి సమాచారం ఎంపిక చేసుకునేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ అధిక జనాభా వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి విస్తృత ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తాయి. దీని లక్ష్యాలు పేదరికాన్ని పరిష్కరించడం, విద్యను మెరుగుపరచడం, మంచి ఆరోగ్యం, శ్రేయస్సును నిర్ధారించడం, స్థిరమైన వనరుల నిర్వహణను ప్రోత్సహించడం.

**పునరుత్పాదక శక్తి, వనరుల పరిరక్షణ...!**

పునరుత్పాదక ఇంధన వనరులకు మారడం, స్థిరమైన పద్ధతులను అవలంబించడం అధిక జనాభా వల్ల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇంధన సామర్థ్యాన్ని, సరైన వినియోగాన్ని ప్రోత్సహించడం భవిష్యత్ తరాలకు వనరులను కాపాడేందుకు కీలకం.అర్బన్ ప్లానింగ్

**ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్..!**

**సమర్థవంతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న నగరాల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా సహాయపడుతుంది. పట్టణ నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి స్థిరమైన రవాణా వ్యవస్థలు, సరసమైన గృహాలు, పచ్చని ప్రదేశాలను సృష్టించడం ఇందులో ఉంది.**

